www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
తెలంగాణ దిక్సూచి
గురువారం | 19 | నవంబర్ | 2026 | పేజీలు: 08



అమ్మకానికి కాదు..
ప్రజల అవసరాలకు!

ప్రజా ఆస్తి.. ప్రజల కోసమే!

బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు..

బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్

జిల్లా అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి



శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి : అత్యంత విలువైన భూములు అమ్మొద్దు. ప్రజల అవసరాలకు బడి, ఆసుపత్రి తదితర అవసరాలకు వినియోగించాలి తప్ప అమ్మకానికి కాదని బీజేపీ చీఫ్ రామచందర్ రావు అన్నారు.మియాపూర్ సర్వే నంబర్లు 100, 101 లలోని 550 ఎకరాల భూమి ప్రభుత్వానిదే అని సుప్రీంకోర్టు తీర్పునిచ్చిన నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ భూములను అమ్మాలని నిర్ణయించినట్లు ప్రకటించిన సందర్భంగా ఎంఏ నగర్ కాలనీని క్షేత్రస్థాయిలో సందర్శించి అక్కడే నివాసం ఉంటూ వారి ఇల్లు కోల్పోతున్నమనే బెంగతో ఉన్నా బాధితులతో మాట్లాడి అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మియాపూర్ పరిధిలోని వేల కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూము లను కాంగ్రెస్ ప్రభుత్వం రియల్ ఎస్టేట్ మాఫియాకు విక్రయించేందుకు కుట్ర పన్నుతోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ రవికుమార్ యాదవ్, జిల్లా అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి, మరియు స్థానిక ప్రజలు ,ఇతర బీజేపీ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ..మిగతా 2లో

మూడేళ్లుగా అటకెక్కిన విచారణ!



అవినీతి అధికారులకు అభయం ఎవరిది?

కోట్ల రూపాయల అక్రమాలపై వీడని నీడ.. బుట్ట దాఖలైన కలెక్టర్ ఆదేశాలు?

సమాచార హక్కు చట్టంతో బట్టబయలైన రెవెన్యూ, పౌరసరఫరాల శాఖల డొల్లతనం

విచారణ పెండింగ్‌లో ఉందని లిఖితపూర్వకంగా అంగీకరించిన ఆర్డీవో కార్యాలయం

సమాచార దరఖాస్తు వైపు కన్నెత్తి చూడని జిల్లా సివిల్ సప్లై అధికారి

భద్రాద్రికొత్తగూడెం, అక్షిత బ్యూరో: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రెవెన్యూ, పౌరసరఫరాల శాఖల్లో తిష్టవేసిన కొందరు అవినీతి అధికారుల అక్రమాలకు ..మిగతా 2లో

శబరియాత్రకు ఉచిత రైలు

భక్తులకు రైలు ప్రయాణ భరోసా

1,200 మంది అయ్యప్ప స్వాములకు ఉచిత రైలు

అయ్యప్ప భక్తులకు వెంకటేష్ బాసట

యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మిట్టపల్లి వెంకటేష్



మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి : మిర్యాలగూడ నియోజకవర్గ అయ్యప్పస్వామి మాల ధారణ స్వాముల కోసం సొంత ఖర్చులతో శబరిమలై అయ్యప్ప స్వామి యాత్రకు ప్రత్యేక రైలు సౌకర్యం ఏర్పాటు చేస్తున్నామని దక్షిణ మధ్యరైల్వే సలహా మండలి సభ్యులు, రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మిట్టపల్లి వెంకటేష్ తెలిపారు. బుధవారం పట్టణ శివారులోని వైదేహి గేటెడ్ టౌన్ షిప్ లోని ఆయనింట్లో జరిగిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ దర్శనానికి వెళ్లే మాల ధారణ స్వాముల సౌకర్యార్థం ఉచిత ప్రత్యేక రైలు ఏర్పాటు చేస్తున్నట్లు ..మిగతా 2లో

ప్రతి పేదింటికి సంక్షేమ భరోసా

లబ్ధిదారులకు చేయూత ఫించన్ల ధృవీకరణ పత్రాల పంపిణీ

అలియాబాద్ లో 316, మూడు చింతలపల్లిలో 378 మందికి ఫించన్ల మంజూరు

అలియాబాద్ లో నూతన గ్రంధాలయ భవనం ప్రారంభం

అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు

ప్రభుత్వ ఛీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి



మేడ్చల్, అక్షిత ప్రతినిధి : రాష్ట్రంలో ప్రతి నిరుపేద సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా విధానాలు సాగుతున్నాయని ప్రభుత్వ ఛీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. బుధవారం అలియాబాద్ లోని ఓ ఫంక్షన్ హాల్ లో అలియాబాద్, మూడు చింతలపల్లి మున్సిపల్ పరిధిలోని లబ్ధిదారులకు ప్రభుత్వ విప్ పట్నం మహేందర్ చేయూత ఫించన్ల ధృవీకరణ పత్రాలను అందజేశారు. అలియాబాద్ మున్సిపల్ లో 316, మూడు చింతలపల్లి ..మిగతా 2లో

ప్రతి పేదింటికి సంక్షేమ భరోసా

మొదటి పేజీ తరువాయి...

మున్సిపల్‌లో 378 మందికి ధ్రువపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ దివ్యాంగులు, ఒంటరి మహిళ, వితంతు, గీత కార్మికులు, నేతకార్మికులకు అందించే ఆర్థిక చేయూతను ప్రతి నెల పింఛను రూపంలో ప్రభుత్వం అందింస్తుందన్నారు. ఇవే కాకుండా నిరు పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్ళను పంపిణీ చేస్తుందన్నారు. ఉచిత బస్సులతో మహిళలందరికీ గౌరవంగా రాష్ట్రమంతా తిరిగేలా అవకాశం కల్పించిందని మహేందర్ రెడ్డి అన్నారు. కొత్త రేషన్ కార్డులు, రూ. 500 కే వంట గ్యాస్ అందించడం లాంటి సంక్షేమ పథకాలు ప్రతి నిరు పేదకు చేరిందని మహేందర్ రెడ్డి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, మేడ్చల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్, టీ పీసీసీ ప్రధాన కార్యదర్శి పీసరి మహిపాల్ రెడ్డి, జిల్లా గ్రంధాలయ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింలు యాదవ్, అలియాబాద్, మూడు చింతలపల్లి మున్సిపల్ చైర్మన్ లు శిరీష కృష్ణా రెడ్డి, జాము రవి, అలియాబాద్ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ మాలతి మాధవరెడ్డి, మున్సిపల్ కమిషనర్ లు వెంకట గోపాల్, వెంకట్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్, మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంకి రమేష్, దోసకాయల వెంకటేశం, కౌన్సిలర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, లబ్దిదారులు పాల్గొన్నారు.

నూతన గ్రంధాలయ భవనం ప్రారంభం

యువత గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని జ్ఞానాన్ని మరింత పెంచుకోవాలని శాసన మండలి ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. సుమారు 50 లక్షల నిధులతో అలియాబాద్ మున్సిపల్ కేంద్రంలో నిర్మించిన గ్రంథాలయ భవనాన్ని ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింలు యాదవ్, డిసిసి అధ్యక్షుడు వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ శిరీష కృష్ణా రెడ్డి, సీనియర్ నేత నక్క ప్రభాకర్ గౌడ్ తదితరులతో కలిసి పట్నం మహేందర్ రెడ్డి ప్రారంభించారు. పోటీ పరీక్షలకు ఉపయోగపడే పుస్తకాలను గ్రంథాలయంలో ఏర్పాటు చేయడం పట్ల సంస్థ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, సిబ్బందిని మహేందర్ రెడ్డి అభినందించారు. రానున్న రోజుల్లో అన్ని గ్రంథాలయాలలో ఇంటర్నెట్ సహకారంతో ఈ – గ్రంథాలయాల ఏర్పాటు జరగాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు.

శబరియాత్రకు ఉచిత రైలు



మొదటి పేజీ తరువాయి...

మిట్టపల్లి వెంకటేష్ ప్రకటించారు.మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని అయ్యప్ప స్వాములు సదవకాశాన్ని వినియోగించుకోవాలని మనస్ఫూర్తిగా కోరారు. 1000 మంది నుండి1,200 మంది స్వాములు ప్రయాణించేందుకు సౌకర్యం ఉందన్నారు. స్వాముల రైలు ప్రయాణ ఖర్చులన్నీ తన సొంత నిధుల నుండి భరించనున్నట్లు మిట్టపల్లి పేర్కొన్నారు. మిర్యాలగూడని యోజకవర్గంలోని ప్రతి అయ్యప్ప స్వామి మాలదరణ స్వాములు పవిత్ర యాత్ర ఉచిత సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ప్రయాణ రిజిస్ట్రేషన్ కోసం

8142782580, 9014592580 నెంబర్లకు సంప్రదించాలని కోరారు. నవంబర్ 18 నుండి 28 లోపు అయ్యప్ప స్వాములు ఆధార్ కార్డ్, మొబైల్ నెంబర్, పేరు పూర్తి వివరాలు మిర్యాలగూడ పట్టణం వైదేహి టౌన్ షిప్ తన నివాసంలో పేర్లు నమోదు చేసుకోవాలని వెంకటేష్ కోరారు. ప్రత్యేక రైలు డిసెంబర్ 22న మిర్యాలగూడ నుండి చెంగనూరుకు చేరుకుంటుందని, తిరిగి డిసెంబర్ 25న చెంగనూరు నుండి మిర్యాలగూడకు రైలు వస్తుందన్నారు. అయ్యప్ప గురుస్వాములతో వెంకటేష్ పోస్టర్లు ఆవిష్కరించారు. సమావేశంలో గురుస్వామి మాశెట్టి శ్రీనివాస్ డైమండ్, పలువురు స్వాములు పాల్గొన్నారు.

మూడేళ్లుగా అటకెక్కిన విచారణ!



మొదటి పేజీ తరువాయి...

అంతులేకుండా పోతోంది. ప్రజాధనాన్ని దోచుకుంటూ, నిబంధనలను కాలరాస్తున్న ఓ కిందిస్థాయి ఉద్యోగి లీలలపై స్వయంగా జిల్లా కలెక్టరే విచారణకు ఆదేశించి మూడేళ్లు గడుస్తున్నా.. క్షేత్రస్థాయిలో కనీస చలనం లేకపోవడం వెనుక ఉన్న చీకటి ఒప్పందాలు ఎంటనే ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి. డబ్బు, పదవుల బలంతో వ్యవస్థను శాసించ చూస్తున్న ఈ తంతుపై తాజాగా సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) ద్వారా వెలుగులోకి వచ్చిన నిజాలు అధికార వర్గాల్లో కలకలం రేపుతున్నాయి.

ఏమిటీ అక్రమాల పర్వం..?

అశ్వారావుపేట రెవెన్యూ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న సదరు ఉద్యోగి ఆధిపత్యం అంతా ఇంతా కాదు. అధికారిక పదోన్నతులు లేకపోయినా, ఎలాంటి ప్రమోషన్ ఉత్తర్వులు లేకపోయినా.. ఏకంగా డిప్యూటీ తహశీల్దార్‌గా, పౌరసరఫరాల శాఖ అధికారిగా చెలామణి అవుతూ రెండు మండలాల్లో చక్రం తిప్పారనే ఆరోపణలు ఉన్నాయి. ధాన్యం కొనుగోళ్లలో రూ.40 లక్షల మేర భారీ ఎత్తున చేతివాటం ప్రదర్శించడం, భూవివాదాల పరిష్కారం పేరుతో అమాయకుల నుండి రూ.60 లక్షల వరకు వసూళ్లకు పాల్పడటం నుండి పీడీ గ్యాస్ సిలిండర్లు, రేషన్ బియ్యం అక్రమ రవాణాలో తెరవెనుక దందా నడిపించడం వరకు గతంలో తీవ్రమైన ఆరోపణలు వెల్లువెత్తాయి. దీనిపై స్పందించిన అప్పటి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి.. సదరు ఉద్యోగికి షోకాజ్ నోటీసులు జారీ చేయడంతో పాటు, సమగ్ర విచారణ జరిపి నివేదిక సమర్పించాలని కొత్తగూడెం రెవెన్యూ డివిజనల్ అధికారిని (ఆర్డీవో) ఆదేశించారు.

మూడేళ్లుగా కదలని ఫైళ్లు.. కాలయాపన ఎవరికోసం?

కలెక్టర్ స్థాయి నుంచి ఆదేశాలు వచ్చి మూడేళ్లు గడుస్తున్నా, ఈ కేసుకు సంబంధించి ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. ఈ లోపు జిల్లాలో కలెక్టర్లు మారుతూ వచ్చినా, కింది స్థాయిలో మాత్రం అవినీతి అధికారులను కాపాడుతున్న శక్తులు మాత్రం యథావిధిగా తమ పని కానిస్తున్నాయి. తాజాగా ఓ సామాజిక కార్యకర్త ఆర్టీఐ చట్టం ద్వారా ఈ విచారణ పురోగతిని కోరగా.. ఆర్డీవో కార్యాలయం ఇచ్చిన సమాధానం వ్యవస్థ ఎంత నిర్లక్ష్యంగా ఉందో కళ్లకు కడుతోంది. "సదరు అంశంపై విచారణ ఈ కార్యాలయంలో నేటికీ పెండింగ్‌లో కలదు" అంటూ అధికారులు అధికారికంగా రాతపూర్వక సమాధానం ఇచ్చారు. అంటే మూడేళ్లుగా విచారణను ఉద్దేశపూర్వకంగా తొక్కిపెట్టి, కాలయాపన చేస్తూ కాలం వెళ్లదీస్తున్నారనే వాదనకు ఇదే తార్కాణం.

చేతులు దులుపుకుంటున్న యంత్రాగం

తీవ్రమైన ఆరోపణలు ఎదుర్కొంటూ, ఆడియో ,వాట్సాప్ రికార్డుల రూపంలో స్పష్టమైన ఆధారాలు ఉన్నప్పటికీ సదరు ఉద్యోగిని కనీసం సస్పెండ్ చేయకుండా జిల్లా ప్రధాన కార్యాలయానికి డిప్యూటేషన్‌పై మార్చడంపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. ఆర్డీవో కార్యాలయాన్ని డిప్యూటేషన్ ఉత్తర్వులు, సర్వీస్ రికార్డుల గురించి అడిగితే.. ఆ వివరాలు మా పరిధిలో లేవని, కలెక్టర్ కార్యాలయాన్ని లేదా పౌరసరఫరాల శాఖను సంప్రదించాలని చేతులు దులుపుకుంటున్నాయి. ఇక పౌరసరఫరాల శాఖ స"హా" చట్టం కింద సమాచారం కోరితే గడువు తీరినా స్పందించే సాహసం చేయకపోవడం వారి అక్రమాలకు నిదర్శనం. ప్రజల సొమ్మును కొల్లగొడుతూ, చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటున్న ఇలాంటి అధికారులపై ఉన్నతాధికారులు ఇకనైనా కఠిన చర్యలు తీసుకుంటారా? లేక ఈ ఫైళ్లు ఇలాగే అటకెక్కుతాయా? అని జిల్లా ప్రజలు నిలదీస్తున్నారు.

అమ్మకానికి కాదు.. ప్రజల అవసరాలకు!

మొదటి పేజీ తరువాయి...

మియాపూర్ గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 100లో 277 ఎకరాల 05 గుంటలు, సర్వే నంబర్ 101లో 273 ఎకరాల 34 గుంటలు కలిపి మొత్తం సుమారు 550 ఎకరాల 39 గుంటల భూమి ఉంది. 1912 నాటి సర్వే రికార్డుల నుంచే ఇది సర్కారు భూమిగా నమోదై ఉంది. 1949లో జాగీర్ల రద్దుతో పూర్తిగా ప్రభుత్వ పరమైంది. ప్రైవేట్ వ్యక్తుల అక్రమ వాదనలను తోసిపుచ్చుతూ 2003లోనే హైకోర్టు ఈ భూమి ప్రభుత్వానిదేనని స్పష్టం చేసింది. తాజాగా దశాబ్దాల న్యాయపోరాటానికి తెరదించుతూ సుప్రీంకోర్టు తుది తీర్పు ఇవ్వడం శుభపరిణామం అని పేర్కొన్నారు.

నియోజకవర్గంలో వేలకోట్ల విలువైన ప్రభుత్వ భూములను రియల్ మాఫియా పంచుకుంటున్నా ఎవరు నోరు మెదపడంలేదన్నారు, ఈ వేల కోట్ల విలువైన ఆస్తిని ప్రజా ప్రయోజనాల కోసం కాకుండా, ఖజానా నింపుకోవడానికో లేదా రియల్ ఎస్టేట్ వ్యాపారుల లాభాల కోసమో కాంగ్రెస్ ప్రభుత్వం అమ్మకానికి పెట్టాలని చూడటం దుర్మార్గమని, ప్రస్తుతం ఈ విస్తీర్ణంలో సుమారు 150 ఎకరాల్లో పేద ప్రజలు ఎం.ఏ. నగర్, స్టాలిన్ నగర్ వంటి కాలనీలు ఏర్పాటు చేసుకుని జీవిస్తున్నారని, మిగిలిన 400 ఎకరాలు ఖాళీగా ఉన్నాయని, ఈ భూములను అమ్మి సొమ్ము చేసుకునే బదులు, అన్ని హంగులతో కూడిన ఒక పెద్దాసుపత్రి, ప్రభుత్వ స్కూల్, డిగ్రీ/ఇంజనీరింగ్ కళాశాల, ప్రజల ఆహ్లాదం కోసం పార్కులు మరియు నిరుపేదలకు పక్కా గృహనిర్మాణం వంటి



ప్రజాహిత పనులకు కేటాయించాలని డిమాండ్ చేశారు, ప్రజలకు అన్యాయం జరుగుతుంటే చూస్తూ బీజేపీ చూస్తూ ఊరుకోదని , తరతరాలుగా గుడిసెలు, ఇళ్లు వేసుకుని నివసిస్తున్న పేదల జోలికొస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయన్నారు, శేరిలింగంపల్లి ప్రజలారా, మన భూములను మనమే రక్షించుకుందామని, మీకు ఏ కష్టం వచ్చినా అండగా నిలవడానికి, మీ తరఫున అవసరమైతే జైలుకు వెళ్లడానికైనా సిద్ధంగా ఉన్నామని స్థానిక నివాసితులకు పూర్తి భరోసా కల్పించారు, ప్రభుత్వం తన వైఖరి మార్చుకోకపోతే శేరిలింగంపల్లి నుంచే కాంగ్రెస్ ప్రభుత్వ కుట్రలపై పోరాటం ప్రారంభిస్తామని, బీజేపీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరిస్తూ, ప్రజాభిప్రాయం కోరుతూ అభిప్రాయ సేకరణ పత్రాలను ప్రజలకు అందిస్తున్నామని మీ సంతకాలతో కూడిన పత్రాలతో ముఖ్యమంత్రిని, గవర్నర్ ను కలిసి అమ్మకుండా అడ్డుకుందామని తెలిపారు, అన్ని పార్టీలు కలిసి పోరాడదామని మన భూములు కాపాడుకుందామని పిలుపునిచ్చారు, అవసరమైతే న్యాయ పోరాటమైన చేద్దామని స్థానిక ప్రజలకు భరోసా కల్పించారు,ఈ కార్యక్రమంలో జాతీయ కార్యవర్గ సభ్యురాలు సింధు రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవీందర్ రావు, రాష్ట్ర మహిళా మోర్చా కార్యదర్శి పద్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి మహిపాల్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు రాధాకృష్ణ యాదవ్, ఓబీసీ మోర్చా అధ్యక్షులు సీతారామ రాజు,ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు విజయేందర్ సింగ్, కార్యదర్శి మాణిక్ రావు, రాష్ట్ర నాయకులు నాగేశ్వర్ గౌడ్, రాఘవేంద్ర రావు, సమ్మెట ప్రసాద్, వసంత్ యాదవ్,నరేష్, టాక్ సభ్యులు బుచ్చి రెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్ గణేష్ ముదిరాజ్, రమేష్ డివిజన్ అధ్యక్షులు లక్ష్మణ్, పట్టాభి రామ్, శ్రీనివాస్,కృష్ణ, వేణుగోపాల్ రెడ్డి, రాజు యాదవ్, రవి నాయక్, కిషోర్ , స్థానిక నాయకులు మన్యం, బాలు, ముకేష్, కిరణ్ , రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, డివిజన్ నాయకులు, పదాధికారులు, వివిధ మోర్చల నాయకులు, పదాధికారులు, కార్యకర్తలు మరియు కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సంస్కృతి సంప్రదాయాల పరిమళంతో

బంజారా వనమహోత్సవం

బంజారా బంధాల ఆత్మీయ కలయిక...
ఐక్యతకు వన సమారాధన వేదిక

ఈ నెల 22న రఘునాథపాలెంలో అంగరంగ వైభవంగా వనవహోత్సవ వేడుకలు

ఉమ్మడి ఖమ్మం జిల్లా బంజారా కుటుంబాలన్నింటికీ ఆత్మీయ ఆహ్వానం

బంజారాల వనసమారాధన మహోత్సవ కన్వీనర్ పోరిక లచ్చిరాం నాయక్



ఖమ్మం/అక్షిత బ్యూరో : కుల బంధాల ఆత్మీయతను చాటుతూ తరతరాలుగా వస్తున్న సంస్కృతి సంప్రదాయాల వైభవాన్ని భావితరాలకు అందిస్తూ బంజారా జాతి ఐక్యతకు ప్రతీకగా నిలిచేలా ఈ నెల 22న ఆదివారం బంజారాల వన సమారాధన మహోత్సవాన్ని అత్యంత ఘనంగా నిర్వహించనున్నట్లు కమిటీ కన్వీనర్ పోరిక లచ్చిరాం నాయక్ తెలిపారు. పార్టీలు వర్గాలు సంఘాలకు అతీతంగా బంజారా కుటుంబాలన్నీ ఒకే కుటుంబంలా కలిసిమెలిసి ఆనందంగా గడిపేలా ఈ మహోత్సవానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు.


రఘునాథపాలెంలోని నాగమ్మ గుడి ఎదురుగా ఉన్న ఆర్జీబీ మామిడి తోటలో ఆదివారం ఈ వేడుకలు అంగరంగ వైభవంగా జరగనున్నాయి. ఉమ్మడి ఖమ్మం జిల్లా నలుమూలల నుంచి బంజారా కుటుంబాల సభ్యులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు వ్యాపారులు కార్మికులు కర్షకులు కళాకారులు వైద్యులు ఇంజనీర్లు న్యాయవాదులు ప్రజాప్రతినిధులు కుటుంబ సమేతంగా తరలివచ్చి మహోత్సవాన్ని విజయవంతం చేయాలని ఆయన ఆహ్వానించారు.

బుధవారం ఖమ్మం ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ బంజారా జాతి ఐక్యత అభివృద్ధి సంక్షేమంతో పాటు విశిష్టమైన సంస్కృతి సంప్రదాయాలను భావితరాలకు పరిచయం చేయాలనే గొప్ప సంకల్పంతో ఈ వన సమారాధనకు శ్రీకారం చుట్టినట్లు వెల్లడించారు. నేటి బిజీ జీవితాల్లో కుటుంబ సభ్యులు బంధుమిత్రులు ఆత్మీయులు కలిసి మనసారా మాట్లాడుకునే అవకాశాలు తగ్గుతున్న నేపథ్యంలో జాతి మొత్తాన్ని ఒకే వేదికపైకి తీసుకువచ్చి అనుబంధాలను మరింత బలోపేతం చేయడమే ఈ వేడుక ప్రధాన ఉద్దేశమని వివరించారు.నీతి నిజాయితీ కష్టపడి జీవించే తత్వానికి ప్రతీకగా నిలిచే బంజారా జాతి గొప్పతనాన్ని చాటేలా సంప్రదాయ కళలు సాంస్కృతిక ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. బంజారా నృత్యాలు నెమలి నాట్యం బిందెలతో చేసే సంప్రదాయ నృత్యాలు కళాకారుల డప్పు వాయిద్యాలు ఆటపాటలు ఆనందోత్సాహాల నడుమ రోజంతా ఉత్సవ వాతావరణం నెలకొనేలా ఏర్పాట్లు చేస్తున్నారు.

పిల్లలు తమ జాతి మూలాలను పెద్దలు తమ సంస్కృతి వైభవాన్ని మరోసారి గుర్తుచేసుకునేలా యువత సంప్రదాయాల గొప్పతనాన్ని తెలుసుకునేలా ఈ మహోత్సవం నిలవనుంది. కుటుంబాల మధ్య ఆప్యాయతలు పెంపొందిస్తూ ఆత్మీయ పలకరింపులు అనుబంధాల కలయికతో ప్రతి ఒక్కరికీ మధుర జ్ఞాపకాలను అందించాలనే లక్ష్యంతో కమిటీ సభ్యులు రాత్రింబవళ్లు శ్రమిస్తూ విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు.ఈ వేడుకను ఒక సంఘానికి లేదా ఒక వర్గానికి పరిమితం చేయకుండా యావత్ బంజారా జాతి కుటుంబ సమ్మేళనంగా నిర్వహిస్తున్నామని ప్రతి ఒక్కరూ తమ సొంత ఇంటి పండుగగా భావించి తరలిరావాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు. బంజారా జాతి ఐక్యతను చాటుతూ రాబోయే తరాలకు సంస్కృతి సంప్రదాయాల వారసత్వాన్ని అందించే ఈ మహోత్సవాన్ని అందరి భాగస్వామ్యంతో చిరస్మరణీయంగా నిలపాలని పిలుపునిచ్చారు.ఈ విలేకరుల సమావేశంలో కో-కన్వీనర్లు భూక్యా మంగ్య నాయక్ మాలోత్ రామారావు నాయక్ కోశాధికారులు డాక్టర్ మంగీలాల్ జాదవ్ గంగావత్ రమేష్ నాయక్ కార్యదర్శులు భూక్యా శోభన్ నాయక్ భూక్యా చంద్రు నాయక్ వి. తిరుపతి నాయక్ గౌరవ సలహాదారులు మూడ్ బాల్ సింగ్ నాయక్ ధరంసోత్ చక్రవర్తి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

తిమ్మారెడ్డిపల్లిలో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం

కొండపాక అక్షిత ప్రతినిధి: కొండపాక మండలం తిమ్మారెడ్డిపల్లి లో కొండపాక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఉమ్మడి కొండపాక మండల మార్కెట్ కమిటీ చైర్మన్ వీరుపాక శ్రీనివాస్ రెడ్డి, గ్రామ సర్పంచ్ కొయ్యడ వెంకటేశం గౌడ్ తో కలసి రిబ్బన్ కట్ చేసి వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం సరైన మద్దతూ ధరకే వరి ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందని... రైతులు ఎవరు కూడా అధైర్యపడవద్దని



సూచించారు. రైతులు తేమ శాతం లేకుండా వరి ధాన్యాన్ని ఎండబెట్టి సరైన మద్దతు ధర పొద్దాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ప్రేమలతమహేందర్,వార్డ్ సభ్యులు గద్దె రాజు, తుమ్మ నాగయ్య, ఎండీ నహీం, సార్ల కనకయ్య,కాంగ్రెస్ పార్టీ కొండపాక మండల అధ్యక్షులు మంచాల కనకరాములు,గ్రామ అధ్యక్షులు కాసుల చంద్రారెడ్డి, పాక్స్ నిర్వాహకులు భూపాల్, వెంకటేశం,గ్రామ పెద్దలు చంద్రారెడ్డి, కోలా స్వామి,కరుణాకర్,పిట్ల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

పదోన్నతి బాధ్యతలను మరింత పెంచుతుంది

జిల్లా ఎస్పీ డాక్టర్.సంగ్రామ్ సింగ్ జి పాటిల్, ఐపీఎస్

నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి: నాగర్ కర్నూల్ జిల్లా లింగాల పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న ఎస్.కె. బహదూర్ ఇటీవలే హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ డా. సంగ్రామ్ సింగ్ జి పాటిల్, ఐపీఎస్ అభినందనలు తెలిపి తన చేతుల మీదుగా కానిస్టేబుల్ బహుదూర్ కు హెడ్ కానిస్టేబుల్ హోదాకు సంబంధించిన పట్టీలు అలంకరించి శుభాకాంక్షలు తెలియజేశారు.



ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.... పదోన్నతి అనేది కేవలం ఉద్యోగంలో ఉన్నత స్థానానికి ఎదగడమే కాకుండా, బాధ్యతలు మరింత పెంచుతుందని తెలిపారు. పదోన్నతి పొందిన ప్రతి పోలీస్ సిబ్బంది తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలన్నారు. పోలీస్ శాఖలో క్రమశిక్షణ, నిజాయితీ, సేవాభావం వంటి విలువలను పాటిస్తూ ప్రజల విశ్వాసాన్ని పొందాలని తెలిపారు.

సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం...

కొండపాక మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సుదర్శన్



కొండపాక అక్షిత ప్రతినిధి: కొండపాక మండల పరిధిలోని అంకిరెడ్డిపల్లి గ్రామంలో తాటోజీ పవన్ కుమార్ కుటుంబ సభ్యులకు అంకిరెడ్డిపల్లి కాంగ్రెస్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి సహాయ నిధి 1 లక్ష 32 వేల రూపాయల చెక్కును అందించడం జరిగింది. ఈ సందర్భంగా కొండపాక మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గజవెల్లి సుదర్శన్ మాట్లాడుతూ.. సీఎంఆర్ఎఫ్ నిరుపేదలకు ఒక అపన్న హస్తం, అనారోగ్య రీత్యా అప్పులపాలైన వారికీ ఒక వరం లాంటిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యుల ఫోరమ్ కొండపాక మండల అధ్యక్షులు రేఖ నరేందర్,కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి కరేడపల్లి ప్రవీణ్ కుమార్ , తలపాక మల్లేశం, ఏఎంసి డైరెక్టర్ తాళ్లపల్లి అంజయ్య గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు శిఖ అఖిల్ గౌడ్,గ్రామ శాఖ ఉపాధ్యక్షులు దృగణాల కిషన్, ప్రధాన కార్యదర్శి రిక్కి కిషన్, నర్సింగరావు, కాంటోరి నాగరాజు, గాలి ప్రసాద్, బాధిత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

డీసీసీ అధికార ప్రతినిధి అనంతుల రమేశ్



కరీంనగర్ అక్షిత బ్యూరో: అర్హులైన ప్రతి లబ్ధిదారునికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని కరీంనగర్ డిసిసి అధికార ప్రతినిధి అనంతుల రమేష్ వెల్లడించారు.. బుధవారం కరీంనగర్ రూరల్ మండలం చామన్‌పల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ భోగొండ ఐలయ్యతో కలిసి డీసీసీ అధికార ప్రతినిధి అనంతుల రమేష్ చేయూత పింఛన్ లబ్ధిదారులకు మంజూరు ప్రొసీడింగ్స్ అందజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు చేరేలా ప్రజాప్రతినిధులు, నాయకులు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు.చేయూత పింఛన్ ద్వారా లబ్ధిదారులకు ఆర్థిక భరోసా కల్పిస్తూ వారి జీవనానికి ప్రభుత్వం అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భోగొండ ఐలయ్య, ఉప సర్పంచ్ దూడం శ్రీనివాస్ , దీకొండ గంగయ్య జాలపల్లి విష్ణు శంకరయ్య, రామస్వామి పింఛన్ లబ్ధిదారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

మిట్టగడప సైదులు కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల ఆర్థిక సహాయం



చిలుకూరు, నవంబర్ 18 (అక్షిత న్యూస్): మండల పరిధిలోని బేతవోలు గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మిట్టగడప సైదులు కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు వనపర్తి రామారావు ఆర్థిక సహాయం అందజేశారు. మృతుడి కుటుంబ పరిస్థితిని తెలుసుకుని, కుటుంబానికి అండగా నిలిచేందుకు ఈ ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు. ఆపద సమయంలో బాధిత కుటుంబానికి అండగా నిలవడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వనపర్తి రామారావు తరఫున వంగూరి రాంబాబు, మాజీ సర్పంచ్ తాళ్లూరి శ్రీను, రేమిడాల కృష్ణమూర్తి, వంగూరి రమేష్, మాచబోయిన పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

18 మందికి చేయూత పింఛన్లు మంజూరు

గ్రామ సర్పంచ్ గౌసేదిన్



నాగర్ కర్నూల్,అక్షిత ప్రతినిధి: పెద్దకొత్తపల్లి మండల పరిధిలోని దేదినేనిపల్లి గ్రామానికి చెందిన 18 మందికి చేయూత పింఛన్లు మంజూరు అయినట్లు గ్రామ సర్పంచ్ గౌసేదిన్, , తెలిపారు బుధవారం మంత్రి జూపల్లి కృష్ణారావు చేతుల మీదుగా లబ్ధిదారులకు ప్రొసిడింగ్ కాపీలు అందజేశారు , కార్యక్రమంలో పెద్దకొత్తపల్లి మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ దండు నరసింహ, దేదినేనిపల్లి సర్పంచ్ గౌసేదిన్, బాల్ రాజు, ఉషేన్, బీరయ్య జగతయ్య మలేష్ తదితరులు పాల్గొన్నారు.


పెద్దకొత్తపల్లి తహసీల్దార్ కార్యాలయంలో టాయిలెట్లు ఏర్పాటు చేయాలని వినతిపత్రం అందజేసిన నక్కలపల్లి సర్పంచ్ మొట్టే కురుమయ్య



నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి: పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయానికి ప్రతిరోజూ మండలంలోని వివిధ గ్రామాల నుంచి సుమారు 200 మంది రైతులు, ప్రజాప్రతినిధులు, మహిళలు, ప్రజలు వివిధ పనుల నిమిత్తం వస్తుంటారు. అయితే కార్యాలయ పరిసరాల్లో టాయిలెట్ సౌకర్యం లేకపోవడంతో, ముఖ్యంగా మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నక్కలపల్లి గ్రామ సర్పంచ్ మొట్టే కురుమయ్య తెలిపారు.ఈ సమస్యను పరిష్కరించేందుకు తహసీల్దార్ కార్యాలయం వద్ద మహిళలకు, పురుషులకు ప్రత్యేకంగా టాయిలెట్లు ఏర్పాటు చేయాలని కోరుతూ బుధవారం తహసీల్దార్ శ్రీనివాసులుకు వినతిపత్రం అందజేశారు.వినతిపత్రంపై స్పందించిన తహసీల్దార్ శ్రీనివాసులులి మాట్లాడుతూ, వీలైనంత త్వరగా ఈ సమస్య పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నక్కలపల్లి గ్రామ సర్పంచ్ మొట్టే కురుమయ్యతో పాటు బాపట్ల మాజీ ఎంపీటీసీ కొండల్ గౌడ్, నక్కలపల్లి మాజీ ఉపసర్పంచ్ మేకల మల్లేష్, యాపట్ల మాజీ ఉపసర్పంచ్ డి. మల్లయ్య, శంకర్, బ్యాటరీ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

బస్సు ఢీకొని వానరం మృతి

సంప్రదాయబద్ధంగా అంత్యక్రియలు




మందమర్రి, అక్షిత ప్రతినిధి:

మూగజీవుల పట్ల మానవత్వం, జీవకారుణ్యం చాటిన ఘటన రామకృష్ణాపూర్ పట్టణంలో చోటుచేసుకుంది. పట్టణంలోని యూనియన్ బ్యాంక్ ఎదుట రోడ్డు దాటుతున్న వానరాన్ని స్కూల్ బస్సు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతిచెందింది. రోడ్డుపై విగతజీవిగా పడి ఉన్న వానరం వద్దకు తోటి వానరాలు చేరి అక్కడే ఉండిపోవడం స్థానికులను కలచివేసింది. మృతిచెందిన వానరాన్ని అలా వదిలేయకుండా స్థానికులు మానవత్వంతో ముందుకొచ్చారు. సంప్రదాయ బద్ధంగా పూజలు నిర్వహించి, భక్తిశ్రద్ధలతో అంతిమ వీడ్కోలు పలికారు. అనంతరం గౌరవప్రదంగా పూడ్చిపెట్టారు. మూగజీవుల పట్ల సైతం ప్రేమ, ఆప్యాయత, గౌరవం చూపాలనే సందేశాన్ని ఈ ఘటన చాటిచెప్పింది. వానరానికి గౌరవప్రదంగా అంత్యక్రియలు నిర్వహించిన స్థానికుల మానవతా దృక్పథంపై పలువురు ప్రశంసలు కురిపించారు.ఈ కార్యక్రమంలో రాచర్ల నరేష్, జంగంపల్లి బానేష్, పందిన శ్రీకాంత్, మొర్రి నవీన్, మూగజీవుల సేవా సంఘం సభ్యులు శ్రవణ్, శ్రీనివాస్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

గీతం సిబ్బందికి కృత్రిమ మేధస్సుపై శిక్షణ...

మూడు రోజుల కార్యశాలలో రోజువారీ పనిలో ఏఐ అన్వయంపై ఆచరణాత్మక అవగాహన



పటాన్‌చెరు అక్షిత ప్రతినిధి.గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం తమ బోధనేతర సిబ్బంది రోజువారీ పనిలో కృత్రిమ మేధస్సు (ఏఐ)ని ఎలా అన్వయించాలనే దానిపై మూడు రోజుల ఆచరణాత్మక అవగాహనను ఈనెల 16 నుంచి 18వ తేదీ వరకు కల్పించింది. గీతంలోని విద్యా ఆవిష్కరణ, పురోగతి కేంద్రం (సీఏఐఏ) ఆధ్వర్యంలో ఏఐ సాధనాల నుంచి మరింత సందర్భోచిత, ప్రభావవంతమైన ఫలితాలను పొందడంలో 'ఏఐపై లోతైన విశ్లేషణ' పేరిట కార్యశాలను నిర్వహించారు. దీనికి సీఏఐఏ డైరెక్టర్ డాక్టర్ అనుపమ నిత్యానంద్ ప్రధాన శిక్షకురాలిగా వ్యవహరించారు. గీతం అంతటా నిరంతర అభ్యాస సంస్కృతిని పెంపొందించే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఇది సీఏఐఏ నినాదమైన, 'మీరు మాట్లాడారు. మేము విన్నాం. కలిసి నేర్చుకుంటూ మనమంతా ఎదుగుదాం'ను బలపరుస్తోంది. ఈ ఆన్ లైన్ శిక్షణలో పాల్గొన్నవారికి కృత్రిమ మేధస్సు (ఏఐ), జెనరేటివ్ ఏఐ, లార్జ్ లాంగ్వేజ్ మోడల్స్ (ఎల్ఎల్ఎంలు) వంటి కీలకమైన ఏఐ భావనలను పరిచయం చేశారు. ప్రిడిక్టివ్ ఏఐ, జెనరేటివ్ ఏఐ, ఏజెంటిక్ ఏఐ అనే మూడు దశల ద్వారా ఏఐ పరిణామాన్ని వివరిస్తూ, ఈ సాంకేతికత నమూనాలను విశ్లేషించడం, ఫలితాలను అంచనా వేయడం నుంచి కంటెంట్ ను సృష్టించడం, సంక్లిష్టమైన పనులను స్వయంప్రతిపత్తితో అమలు చేయడం వరకు ఎలా అభివృద్ధి చెందిందో డాక్టర్ అనుపమ వివరించారు.

నారో (పరిమిత) ఏఐ (ఏఎన్ఐ), ఆర్టిఫిషియల్ జనరల్ ఇంటెలిజెన్స్ (ఏజీఐ), ఆర్టిఫిషియల్ సూపర్ఇంటెలిజెన్స్ (ఏఎస్ఐ) భావనలతో పాటు, బాధ్యతాయుతమైన ఏఐ స్వీకరణ యొక్క ప్రాముఖ్యతను కూడా ఈ కార్యశాలలో చర్చించారు. ఉత్పాదకతను, కార్యాలయ సామర్థ్యాన్ని మెరుగుపరిచేలా ఏఐని వినియోగించాలని, దానిపై అతిగా ఆధార పడొద్దని, ఆలోచనాత్మకంగా ఏఐని ఉపయోగించమని బోధనేతర సిబ్బందిని ప్రోత్సహించారు. ఏఐ సాధనాల నుంచి ప్రభావవంతమైన ఫలితాలను పొందడంలో సహాయపడటానికి, డాక్టర్ అనుపమ ప్రభావవంతమైన ప్రాంప్టింగ్ యొక్క నాలుగు మూలస్తంభాలైన పాత్ర, పని, సందర్భం, ఫార్మాట్లను కూడా పరిచయం చేశారు.

ముఖాముఖి చర్చించుకునేలా సాగిన ఈ కార్యక్రమంలో సిబ్బంది అంతా చురుకుగా పాల్గొని, అనుభవపూర్వక అభ్యాసం ద్వారా నేర్చుకునే వీలు కల్పించారు. తమ డిజిటల్ నైపుణ్యాలను బలోపేతం చేసుకోవడానికి, రోజువారీ పనిని మరింత సమర్థవంతంగా, ప్రభావశీలంగా చేయగల అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలను స్వీకరించడానికి అవకాశం కల్పించిన గీతం యాజమాన్యానికి బోధనేతర సిబ్బంది కృతజ్ఞతలు తెలియజేశారు.

'ఏఐ డీప్ డైవ్' వంటి కార్యక్రమాల ద్వారా, గీతం అభ్యాస-ఆధారిత కార్యశాలలను నిర్వహిస్తూ, తమ సిబ్బంది అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలకు అనుగుణంగా మారడానికి, సంస్థ వృద్ధికి మరింత సమర్థవంతంగా దోహదపడటానికి వీలు కల్పిస్తోంది.

రాష్ట్రస్థాయి చెస్ పోటీలకు ఎంపికైన అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థి



కరీంనగర్ అక్షిత బ్యూరో

చెస్ అనేది అనేక ప్రయోజనాలు అందించి మేధోసంపతిని పెంపొందించే మనోహరమైన క్రీడా అని ఈ క్రీడను క్రమం తప్పకుండా ఆడడం వల్ల కలిగే ప్రయోజనాలు అధికమని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లి లోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలకు చెందిన విద్యార్థి జి.అభయ్ రామ్, 6వ తరగతి, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన సందర్భంగా ప్రత్యేకంగా నిర్వహించి నటువంటి ప్రత్యేక అభినందన సభకు వారు ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక సంబంధాలు మెరుగుపరచుకోవడంలో చెస్ క్రీడా కీలక పాత్ర పోషిస్తుందని, ప్రతిరోజు కొంత సమయం చెస్ ఆడడం వలన జ్ఞాపక శక్తి పెరుగుతుందని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని చెప్పారు.

ప్రపంచవ్యాప్తంగా ఈ క్రీడకు చాలా క్రేజ్ ఉందని, పిల్లలు ఈ క్రీడ పట్ల ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని వారు చెప్పారు. పాఠశాలలో సైతం అనుభవజ్ఞులైన వ్యాయామ ఉపాధ్యాయులచే చెస్ క్రీడలో శిక్షణ ఇప్పిస్తూ వివిధ స్థాయిలలో నిర్వహింపబడేటువంటి పోటీలకు సైతం ఎంపిక చేస్తూ అద్భుత ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహం అందించడం జరుగుతుందని వారు చెప్పారు.ఈ క్రమంలో ఇటీవల కాలంలో కరీంనగర్ జిల్లా భగత్ నగర్ లోని మల్లమ్మ మార్కెట్ వద్ద చైతన్య క్లబ్లో గజ్వేల్ చెస్ అకాడమీ మరియు విశ్వనాథ్ చెస్ అకాడమీ వారు సంయుక్తంగా నిర్వహించినటువంటి జిల్లా స్థాయి చెస్ పోటీలలో పాఠశాలకు చెందినటువంటి జి.అభయ్ రామ్,6వ తరగతి, అద్భుత ప్రదర్శన కనబరచి 9వ స్థానాన్ని కైవసం చేసుకోవడమే కాకుండా త్వరలో గజ్వేల్ లో నిర్వహించబోయే రాష్ట్ర స్థాయి పోటీలకు సైతం ఎంపికవ్వడం చాలా హర్షించదగ్గ విషయమని వారు చెప్పారువిజేతకు పుష్పగుచ్ఛాన్ని అందజేసి, రాష్ట్రస్థాయిలోనూ అత్యుత్తమ విజయాన్ని నమోదు చేసి జాతీయ స్థాయికి ఎంపిక కావాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు

మహిళలకు రిజర్వేషన్లు కలించాలి



మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్ కల్పించడంలో కేంద్రంలోని బిజెపి ప్రభత్వం విఫలమయిందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు ఆరోపించారు. బుధవారం మిర్యాలగూడ సిపిఐ కార్యాలయంలో అఖిల భారత మహిళా సమాఖ్య ముఖ్య కార్యకర్తల సమావేశం దాసర్ల దుర్గమ్మ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మహిళలకు 33శాతం చట్ట సభలలో రిజర్వేషన్ అమలు చేస్తామని నేటి వరకు అమలు చేయకపోవడం చాలా దురదృష్టకరమన్నారు. భారతదేశంలో ప్రతిరోజు ఏదో ఒక మూలన మహిళలపై అఘత్యాలు జరుగుతున్న ప్రభుత్వాలు మాత్రం నిమ్మకు నీరు ఎత్తినట్టుగా వ్యవహరిస్తున్నారని వారన్నారు మహిళా సమైక్య రాష్ట్ర జిల్లా మహాసభలు డిసెంబర్ నెలలో జరుగుతున్న సందర్భంలో నియోజక వర్గస్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించడం జరిగిందని వారన్నారు ఈనెల.26వ తేదీన మహిళా సమైక్య నియోజకవర్గ స్థాయి మహాసభ స్థానిక సిపిఐ పార్టీలో ఏర్పాటు చేస్తున్నట్టుగా వారన్నారు ఈ మహాసభకు మహిళా సమైక్య జిల్లా నాయకురాలు హాజరైతారని ఈ మహాసభలో భవిష్యత్తు కార్యక్రమాలపై చర్చించి వాటిపై సమైక్య ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని వారన్నారు సమావేశంలో పాల్గొన్నవారు సిపిఐ పార్టీ మండల కార్యదర్శి అంజన్న పెళ్లి రామలింగం మహిళా సమైక్య నియోజకవర్గ కార్యదర్శి ఎర్రబోతు పద్మ వర్కింగ్ ప్రెసిడెంట్ డి శాంతి సమాఖ్య పట్టణ కార్యదర్శి ఎస్కే షమీం, కోశాధికారి పోలేపల్లి మమత, ప్రమీల, సైదమ్మ, కోటమ్మ పాల్గొన్నారు

పట్టభద్రుల ఓటరు జాబితా రూపకల్పనను

నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలి

పట్టభద్రుల ఓటరు జాబితా తయారీ ప్రక్రియపై కేంద్ర ఎన్నికల సంఘం సమీక్ష,


జిల్లాలో 43,653 మంది పట్టభద్రుల ఓటర్ల నమోదు..,

ఈ నెల 25న ముసాయిదా జాబితా..

డిసెంబర్ 30న తుది జాబితా విడుదల,

జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్,





నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి పట్టభద్రులు, ఉపాధ్యాయుల శాసనమండలి నియోజకవర్గాల ఓటరు జాబితా డి-నోవో (కొత్తగా) రూపకల్పన ప్రక్రియను ఎన్నికల సంఘం నిబంధనల మేరకు పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని కేంద్ర ఎన్నికల సంఘం డిప్యూటీ ఎన్నికల కమిషనర్ అధికారులకు సూచించారు.

పట్టభద్రులు, ఉపాధ్యాయుల ఓటరు జాబితా డి-నోవో రూపకల్పనలో ఇప్పటివరకు సాధించిన పురోగతిపై కేంద్ర ఎన్నికల సంఘం డిప్యూటీ ఎన్నికల కమిషనర్ అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల ప్రధాన ఎన్నికల అధికారులు, ఆయా జిల్లాల కలెక్టర్లు జిల్లా ఎన్నికల అధికారులు, ఓటరు జాబితా పరిశీలకులు (=శీశ్రీశ్రీ ాఎంవతీజవతీం) పాల్గొన్న వీడియో కాన్ఫరెన్స్ లో, నాగర్ కర్నూల్ కలెక్టరేట్ నుంచి అదనపు కలెక్టర్ బి. చెన్నయ్యతో కలిసి జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ...., ఈ సందర్భంగా జిల్లాలో పట్టభద్రుల ఓటరు నమోదు, దరఖాస్తుల పరిశీలన, ఓటరు జాబితా రూపకల్పనకు సంబంధించి ఇప్పటివరకు చేపట్టిన చర్యలు, సాధించిన పురోగతిని జిల్లా కలెక్టర్ వివరించారు. నాగర్ కర్నూల్ జిల్లాలోని నాగర్ కర్నూల్, కల్వకుర్తి, కొల్లాపూర్, అచ్చంపేట అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఇప్పటివరకు మొత్తం 43,653 మంది పట్టభద్రులు ఓటర్లుగా నమోదు చేసుకున్నట్లు తెలిపారు.వీటికి సంబంధించి అందిన దరఖాస్తుల్లో 43,598, దరఖాస్తులను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి ఆమోదించినట్లు వెల్లడించారు. ఇంకా 55, దరఖాస్తులు పరిశీలనకు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని కూడా నిబంధనల ప్రకారం త్వరితగతిన పరిశీలించి పూర్తి చేస్తామని కలెక్టర్ తెలిపారు.

జిల్లాలోని నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో పట్టభద్రుల ఓటరు జాబితా రూపకల్పనలో భాగంగా ఈ నెల 25వ తేదీన ముసాయిదా ఓటరు జాబితా (డ్రాఫ్ట్ ఓటరు రోల్) విడుదల చేయనున్నట్లు కలెక్టర్ వివరించారు. ముసాయిదా జాబితా ప్రచురణ అనంతరం నిర్ణీత విధివిధానాల ప్రకారం తదుపరి ప్రక్రియను పూర్తి చేసి, డిసెంబర్ 30వ తేదీన తుది పట్టభద్రుల ఓటరు జాబితాను ప్రకటించేందుకు జిల్లా యంత్రాంగం అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

పట్టభద్రులు, ఉపాధ్యాయుల ఓటరు జాబితాలను రూల్ 31 ప్రకారం కొత్తగా రూపొందించే ప్రక్రియలో భాగంగా ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని వీడియో కాన్ఫరెన్స్‌లో సూచించారు. పట్టభద్రుల ఓటరు నమోదుకు ఫారం-18, ఉపాధ్యాయుల ఓటరు నమోదుకు ఫారం-19 ద్వారా వచ్చిన దరఖాస్తులను సంబంధిత ధ్రువీకరణ పత్రాలతో సహా పరిశీలించి అర్హతలను నిర్ధారించామని తెలిపారు.

దరఖాస్తుదారుల విద్యార్హతలు, సాధారణ నివాసం, ఉపాధ్యాయుల బోధనా సేవలు, సంబంధిత విద్యాసంస్థల ధ్రువీకరణ పత్రాలను నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. అర్హులైన ప్రతి పట్టభద్రుడు, ఉపాధ్యాయుడికి ఓటరుగా నమోదు చేసుకునే అవకాశం కల్పించడంతో పాటు అనర్హుల పేర్లు ఓటరు జాబితాలో చేరకుండా జాగ్రత్తలు తీసుకున్నామని తెలిపారు.

ఓటరు నమోదు ప్రక్రియపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించేందుకు బహిరంగ ప్రకటనలు, వార్తాపత్రికల ద్వారా ప్రచారం నిర్వహించామని, సంబంధిత విద్యాసంస్థలు, ఇతర భాగస్వామ్య వర్గాల సహకారం తీసుకుంటున్నామని, సామూహికంగా సమర్పించే దరఖాస్తులను కూడా నిబంధనల ప్రకారం పరిశీలించి, ప్రతి దరఖాస్తు అర్హతను స్వతంత్రంగా ధ్రువీకరించిన తర్వాతే ఆమోదిస్తున్నామని తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, ఎన్నికల విభాగం డిప్యూటీ సూపరింటెండెంట్ కల్పన తదితరులు ఉన్నారు

పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే ప్రభుత్వ ధ్యేయం

సిరిచెల్మ గ్రామ సర్పంచ్ కాళ్ళ రవీందర్

చేయూత పింఛన్ల మంజూరు పత్రాలు పంపిణీ



ఇచ్ఛోడ అక్షిత న్యూస్ : పేదల జీవితాల్లో వెలుగుడి నింపడమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని సిరిచెల్మ గ్రామ సర్పంచ్ కాళ్ళ రవీందర్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా మంజూరు చేసిన చేయూత పింఛన్ల మంజూ రు పత్రాలను బుదవారం మండలంలోని సిరిచెల్మ గ్రామ పంచాయతీ లో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వితంతువులు, ఒంటరి మహిళలు, వికలాంగులకు కలిపి మొత్తం 37 మంది లబ్దిదారులకు ప్రభుత్వం పింఛన్లు మంజూరు చేసిందని తెలిపారు. మంజూరు పత్రాలను లబ్ధిదారు లకు పంపిణీ చేయడం జరిగిందని ఆయన పేర్కొ న్నారు. ఈ కార్య క్రమంలో ఉప సర్పంచ్ అజీమ్, వార్డు సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మం కేబుల్ బ్రిడ్జికి పద్మ శ్రీ వనజీవి దరిపల్లి రామయ్య పేరు పెట్టాలి

బ్రిడ్జి సమీపంలో ఆయన కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

బీజేపీ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు వీరవెల్లి రాజేష్ గుప్తా



ఖమ్మం /అక్షిత బ్యూరో :ఖమ్మం జిల్లా గర్వించదగిన వ్యక్తి పర్యావరణ పరిరక్షణకు తన జీవితాన్ని అంకితం చేసిన పద్మశ్రీ అవార్డు గ్రహీత వనజీవి దరిపల్లి రామయ్య సేవలకు తగిన గుర్తింపు ఇవ్వాలని బీజేపీ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు వీరవెల్లి రాజేష్ గుప్తా కోరారు.ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టీ ఎస్ కి వినతిపత్రం సమర్పిస్తూ ఖమ్మం నగరంలో నూతనంగా నిర్మించిన కేబుల్ బ్రిడ్జికి పద్మశ్రీ వనజీవి దరిపల్లి రామయ్య కేబుల్ బ్రిడ్జి అని నామకరణం చేయాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా బ్రిడ్జి సమీపంలో ఆయన కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరారు.దరిపల్లి రామయ్య తన జీవితమంతా పర్యావరణ పరిరక్షణకే అంకితం చేసి మొక్కలు నాటుతూ వాటిని సంరక్షిస్తూ సమాజంలో పచ్చదనంపై చైతన్యం కల్పించారని పేర్కొన్నారు. ఆయన చేసిన విశిష్ట సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం పద్మ శ్రీ పురస్కారంతో సత్కరించిందని గుర్తుచేశారు.మన ఖమ్మం జిల్లా నుంచి ఎదిగి దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన ఇలాంటి మహనీయుడి పేరును నగరంలోని ప్రముఖ కేబుల్ బ్రిడ్జికి పెట్టడం ద్వారా జిల్లా గౌరవం మరింత పెరుగుతుందని అన్నారు. అంతేకాకుండా ఆయన విగ్రహం ఏర్పాటు చేయడం ద్వారా పర్యావరణ పరిరక్షణ పట్ల భావితరాలకు గొప్ప స్ఫూర్తి కలుగుతుందని తెలిపారు.జిల్లా కలెక్టర్ ఈ ప్రతిపాదనను సానుకూలంగా పరిశీలించి రాష్ట్ర ప్రభుత్వానికి సిఫారసు చేసి తగిన చర్యలు తీసుకోవాలని వీరవెల్లి రాజేష్ గుప్తా విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఒకటో పట్టణ అధ్యక్షులు గడిల నరేష్ పాల్గొన్నారు.

భూముల రీ-సర్వే పనులను పరిశీలించిన అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జె.ఎల్.బి. హరిప్రియ



జడ్చర్ల ,అక్షిత న్యూస్:మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల మండలం కిష్టారం గ్రామంలో కొనసాగుతున్న భూముల రీ-సర్వే పనులను అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జె.ఎల్.బి. హరిప్రియ పరిశీలించారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం భూముల సరిహద్దులకు సంబంధించిన సమస్యలను పరిష్కరించి, భూ రికార్డులను మరింత కచ్చితత్వంతో నవీకరించేందుకు చేపట్టిన ఈ కార్యక్రమంలో భాగంగా ఆమె క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఈ సందర్భంగా జడ్చర్ల తహశీల్దార్ శ్రీ నర్సింగ్ రావుతో కలిసి గ్రామ శివారు కొలతల ప్రక్రియను పరిశీలించారు. రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, మండల సర్వేయర్ మరియు లైసెన్స్‌డ్ సర్వేయర్ల సమక్షంలో జరుగుతున్న సర్వే పనులను ఆమె స్వయంగా పరిశీలించారు. నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం సర్వే నిర్వహిస్తున్న తీరును సమీక్షించి, భౌతిక కొలతలు, సరిహద్దుల నిర్ధారణ ప్రక్రియను పరిశీలించారు. సర్వే పనుల్లో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా కచ్చితత్వంతో నిర్వహించాలని సిబ్బందికి తగిన సూచనలు చేశారు.

ఈ సందర్భంగా స్థానిక రైతులు, ప్రజాప్రతినిధులతో మాట్లాడి సర్వే ప్రక్రియపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. గ్రామ సరిహద్దుల నిర్ధారణలో ఎదురవుతున్న సమస్యలు, సందేహాలను అడిగి తెలుసుకుని, శాస్త్రీయ పద్ధతిలో చేపడుతున్న రీ-సర్వే ద్వారా భూముల సరిహద్దులపై స్పష్టత ఏర్పడటంతో పాటు భవిష్యత్తులో భూ వివాదాలు తగ్గుతాయని, ప్రభుత్వ భూ రికార్డులు మరింత



విశ్వసనీయంగా మారుతాయని వివరించారు.

సర్వే బృందాలు అన్ని రకాల భూములను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అవసరమైన భూ వివరాలను సేకరించాలని, సర్వే విధానంపై రైతులకు పూర్తి అవగాహన కల్పించాలని, వారి సందేహాలను అక్కడికక్కడే నివృత్తి చేయాలని ఆదేశించారు. ఈ ప్రక్రియలో పారదర్శకత, కచ్చితత్వం పాటిస్తూ ప్రజల భాగస్వామ్యంతో సర్వే పనులను చేపట్టాలని స్పష్టం చేశారు.రీ-సర్వే కార్యక్రమాన్ని విజయవంతంగా, నిర్ణీత గడువులో పూర్తి చేసేందుకు రైతులు, గ్రామ ప్రజలు రెవెన్యూ మరియు సర్వే శాఖ అధికారులకు పూర్తి సహకారం అందించాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జె.ఎల్.బి. హరిప్రియ విజ్ఞప్తి చేశారు.

పీఏడిపై డయాబెటిస్ బాధితులకు అవగాహన అవసరం

అవగాహన చికిత్స లేకుంటే కాలు పోయే ప్రమాదం : డా శ్రీకాంత్ రాజు



ఖమ్మం /అక్షిత బ్యూరో :డయాబెటిస్ రోగుల్లో కాళ్లకు రక్తప్రసరణ తగ్గడం (పిఏడి) పై అవగాహన అత్యవసరమని సీనియర్ కన్సల్టెంట్ వాస్కులర్ సర్జన్ ఎండోవాస్కులర్ సర్జన్ క్లినికల్ డైరెక్టర్ యశోద హాస్పిటల్స్ (హైటెక్ సిటీ యూనిట్) డా ఎస్ శ్రీకాంత్ రాజు అన్నారు. బుధవారం ఖమ్మం లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. డయాబెటిస్ ఉన్న వారిలో పిరిఫెరల్ ఆర్టీరియల్ డిసీజ్ (పిఏడి) సమస్య వేగంగా పెరుగుతోందని డయాబెటిస్ రోగుల్లో ఈ సమస్య తీవ్రంగా ఉండి చిన్న గాయాలు కూడా మానకుండా పుండ్లుగా మారే ప్రమాదం ఉందన్నారు.నరాల సమస్య కారణంగా కొందరిలో నొప్పి తెలియకపోవచ్చని హెచ్చరించారు. నడిచేటప్పుడు కాళ్లలో నొప్పి, కాళ్లు త్వరగా అలసిపోవడం పాదాలు చల్లగా ఉండటం మానని గాయాలు వేళ్లు నల్లబడటం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. సకాలంలో కాళ్ల రక్తపోటు పరీక్ష, డాప్లర్ స్కాన్ వంటి పరీక్షలు చేయించుకోవడం ద్వారా సమస్యను ముందే గుర్తించి చికిత్స చేయవచ్చన్నారు. డయాబెటిస్ రోగులు రక్త చక్కెరను కట్టుదిట్టంగా నియంత్రించుకోవాలని పొగతాగడం పూర్తిగా మానాలని అవసరమైతే మందులు లేదా యాంజియోప్లాస్టీ వంటి చికిత్సలు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రతి రోజు పాదాలను పరిశీలించడం గాయాలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్య సలహా తీసుకోవడం చాలా ముఖ్యమని చెప్పారు. ముందస్తు అవగాహన సకాలంలో చికిత్సతో కాలు కోల్పోయే ప్రమాదాన్ని పూర్తిగా నివారించవచ్చని డా. శ్రీకాంత్ రాజు స్పష్టం చేశారు. కార్యక్రమంలో యశోద హాస్పిటల్స్ హైటెక్ సిటీ మేనేజర్లు శ్రీకాంత్ బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో వ్యాస రచన పోటీలు





ఖమ్మం /అక్షిత బ్యూరో :ఖమ్మం జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాల్లో భాగంగా జిల్లా కేంద్ర గ్రంథాలయం ఖమ్మంలో పాఠశాల విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించారు.ఈ పోటీల్లో వివిధ పాఠశాలలకు చెందిన సుమారు 150 మంది విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని తమ రచనా ప్రతిభను చాటుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండీ ఖాదర్ బాబా మాట్లాడుతూ విద్యార్థులలో పుస్తక పఠనంపై ఆసక్తిని పెంపొందించడం సృజనాత్మక ఆలోచనా విధానాన్ని ప్రోత్సహించడం భాషా పరిజ్ఞానాన్ని రచనా నైపుణ్యాలను అభివృద్ధి చేయడం లక్ష్యంగా జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు చదువుతో పాటు పుస్తక పఠనానికి కూడా సమయం కేటాయించాలని గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వ్యాస రచన పోటీలు విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మక ప్రతిభను వెలికితీయడానికి చక్కని వేదికగా నిలుస్తాయని చిన్న వయస్సు నుంచే చదవడం రాయడం అలవాటు చేసుకోవడం ద్వారా భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చని చైర్మన్ పేర్కొన్నారు.విద్యార్థుల నుంచి లభించిన విశేష స్పందన పట్ల చైర్మన్ సంతోషం వ్యక్తం చేస్తూ జిల్లాలో గ్రంథాలయాల అభివృద్ధితో పాటు విద్యార్థులు యువతలో విజ్ఞానాభివృద్ధికి జిల్లా గ్రంథాలయ సంస్థ తరపున మరిన్ని కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పి. పద్మజ గ్రేడ్-× గ్రంథపాలకులు సి మాల్సూర్ గ్రేడ్-××× గ్రంథపాలకులు బాబు వెంకటేశ్వర్లు సీనియర్ అసిస్టెంట్ పి సంతోష్ ఇతర గ్రంథాలయ సిబ్బంది వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

సుడా పీఠం ఎవరికి దక్కేను...?

చైర్మన్ కుర్చీ కోసం కాంగ్రెస్ నేతల క్యూ... ఇద్దరు నరేందర్ల మధ్య ప్రధాన పోటీ!

శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్ మద్దతు ఎవరికో..?

బీసీ సామాజిక సమీకరణాలకు ప్రాధాన్యమిస్తారా..?

సీఎం రేవంత్ నిర్ణయంపై రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ







కరీంనగర్ అక్షిత బ్యూరోకరీంనగర్ జిల్లా రాజకీయాల్లో మరోసారి నామినేటెడ్ పదవుల వ్యవహారం వేడెక్కుతోంది. అధికార కాంగ్రెస్ పార్టీలో కీలకంగా భావిస్తున్న శాతవాహన అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (సుడా) చైర్మన్ పదవి ఎవరిని వరిస్తుందన్న చర్చ రాజకీయ వర్గాల్లో ఆసక్తికరంగా మారింది. ఇప్పటికే సుడా చైర్మన్‌గా పనిచేసిన కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కి మరోసారి అవకాశం కల్పిస్తారా? లేక కొత్త ముఖానికి పట్టం కడతారా? అన్న ప్రశ్నలు పార్టీ శ్రేణుల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి.రెండేళ్ల పదవీకాలాన్ని పూర్తి చేసుకున్న మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి మరోసారి అదే పదవిని దక్కించుకోవాలని ప్రయత్నిస్తున్నట్లు ప్రచారం జరుగుతున్నప్పటికీ . మరోవైపు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వి. నరేందర్‌రెడ్డి కూడా సుడా పీఠంపై ఆశలు పెట్టుకున్నారు. దీంతో ఇద్దరు నరేందర్‌రెడ్డిల మధ్య ప్రధాన పోటీ నెలకొందనే అభిప్రాయం రాజకీయ వర్గాల్లో వ్యక్తమవుతోంది. ఇదిలా ఉంటె గతంలో సుడా చైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించిన కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి తన పదవీకాలంలో పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా వ్యవహరించడంతో పాటు నగరాభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వామ్యం అయ్యారు. గతంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సిఫారసుతో ఆయనకు ఈ పదవి దక్కినట్లు రాజకీయ వర్గాల్లో అప్పట్లో ప్రచారం ఉంది. దీంతో మరోసారి తనకే అవకాశం వస్తుందన్న ఆశతో ఆయన ప్రయత్నాలు కొనసాగిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం.

""ఆల్ఫోర్స్ నరేందర్‌రెడ్డి ప్రయత్నాలు!

మరోవైపు ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వి. నరేందర్‌రెడ్డి సైతం ఈసారి సుడా చైర్మన్ పదవిని దక్కించుకోవాలని పట్టుదలతో ఉన్నట్లు తెలుస్తోంది. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి పాలైనప్పటికీ పార్టీ కోసం చేసిన కృషిని గుర్తించి తనకు నామినేటెడ్ పదవి కేటాయించాలని ఆయన కోరుతున్నట్లు ప్రచారం సాగుతోంది. మంత్రి పొన్నం ప్రభాకర్‌తో పాటు టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ మద్దతు తనకు ఉందనే ధీమాతో ఆయన ముందుకు సాగుతున్నట్లు పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

""బీసీ కోటాలో శ్రీనివాస్‌గౌడ్ పేరు...!

ఈసారి సుడా చైర్మన్ ఎంపికలో సామాజిక సమీకరణాలు కీలకంగా మారే అవకాశముంది. బీసీ వర్గాలకు ప్రాధాన్యత ఇవ్వాలనే డిమాండ్ నేపథ్యంలో చొప్పదండి మండలం కొలిమికుంట కు చెందిన తాళ్లపెల్లి శ్రీనివాస్ గౌడ్ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఆశీస్సులతో మూడు దశాబ్దాలుగా పార్టీలో క్రియాశీలకంగా కొనసాగు తున్న ఆయనకు వివిధ స్థాయిల్లో పనిచేసిన అనుభవం ఉండటమూ కలిసొచ్చే అంశంగా భావిస్తున్నారు. గతంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ గా, కొలిమికుంట సర్పంచ్ గ బాధ్యతలు నిర్వహించిన శ్రీనివాస్ గౌడ్ టీపీసీసీ బీసీ సెల్ మాజీ కోఆర్డినేటర్గానూ పని చేశారు.అధ్యక్షుడిగానూ సేవలందించారు. ప్రస్తుతం కరీంనగర్ జోనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ వర్కర్స్ ఎంప్లాయీస్ యూనియన్ గౌరవాధ్యక్షుడిగా కొనసాగుతున్న ఆయనకు రాజకీయ, సామాజిక, కార్మిక రంగాల్లోని అనుభవం పదవి ఆశలకు బలాన్నిస్తోందని అనుచరులు భావిస్తున్నారు

""రేసులో మరికొందరు నేతలు...!

సుడా చైర్మన్ పదవిని ఆశిస్తున్న వారిలో కోమటిరెడ్డి పద్మాకర్‌రెడ్డి, రాచకొండ చక్రధర్, వైద్యుల అంజన్‌కుమార్ తదితరుల పేర్లు కూడా వినిపిస్తున్నాయి. గతంలో పార్టీ కోసం పనిచేసిన నాయకులకు నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యత కల్పించాలని పలువురు నేతలు కోరుతున్నట్లు సమాచారం. మరోవైపు కరీంనగర్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్‌రావు పేరు కూడా గతంలో ఈ పదవికి సంబంధించి జరిగిన చర్చల్లో వినిపించింది.సుడా చైర్మన్ ఎంపిక కేవలం ఒక నామినేటెడ్ పదవి భర్తీ మాత్రమే కాకుండా కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ రాజకీయాల్లో ప్రాధాన్యత సంతరించుకుంది. మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్‌ల మద్దతు ఎవరికి ఉంటుందన్నది ఇప్పుడు ప్రధాన చర్చగా మారింది. ఒకవైపు పాత చైర్మన్‌కు మరో అవకాశం కల్పించాలనే అభిప్రాయం వినిపిస్తుండగా, మరోవైపు కొత్త నాయకత్వానికి అవకాశం ఇవ్వాలనే వాదన కూడా బలంగా వినిపిస్తోంది.

""సీఎం నిర్ణయంపైనే అందరి చూపు...!

చివరకు సుడా చైర్మన్ ఎంపికలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పార్టీ అధిష్ఠానం నిర్ణయమే కీలకం కానుంది. జిల్లాలో పార్టీ బలోపేతం, సీనియర్ నాయకుల సేవలు, సామాజిక సమీకరణాలు, మంత్రుల అభిప్రాయాలు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకునే అవకాశముంది. పదవిని ఆశిస్తున్న నాయకులు తమదైన మార్గాల్లో ప్రయత్నాలు సాగిస్తుండగా, పార్టీ అధిష్ఠానం ఎవరికి అవకాశం కల్పిస్తుందన్నది ఇంకా స్పష్టతకు రాలేదు.ఇద్దరు నరేందర్‌రెడ్డిల మధ్య పోటీలో ఎవరు పైచేయి సాధిస్తారు?

బీసీ సామాజిక సమీకరణాలకు ప్రాధాన్యత ఇచ్చి కొత్త నాయకుడిని ఎంపిక చేస్తారా? లేక అనుభవానికి పెద్దపీట వేస్తూ పాత చైర్మన్‌కే మరోసారి బాధ్యతలు అప్పగిస్తారా? అన్నది ఇప్పుడు కరీంనగర్ రాజకీయాల్లో ఆసక్తికర చర్చగా మారింది. సుడా పీఠం ఎవరిని వరిస్తుందో తేలాలంటే కాంగ్రెస్ అధిష్ఠానం అధికారిక ప్రకటన వరకు వేచి చూడాల్సిందే

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు

అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం..

వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో 2,698 మందికి చేయూత ఆసరా పెన్షన్ల మంజూరు పత్రాల పంపిణీ..

ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య





కాజీపేట్, అక్షిత ప్రతినిధి :అర్హతే ప్రామాణికంగా, కులం, మతం, పార్టీలు చూడకుండా ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజాపాలనలో భాగంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.వరంగల్‌లోని కాళోజీ కళాక్షేత్రంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలో కొత్తగా అర్హత పొందిన 2,698 మంది లబ్ధిదారులకు చేయూత ఆసరా పెన్షన్ల మంజూరు పత్రాలను ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ఎంపీ మాట్లాడుతు గతంలో సంక్షేమ పథకాల కోసం ప్రజలు ప్రజాప్రతినిధుల చుట్టూ, కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉండేదని, అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందాలంటే ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చేదని గుర్తు చేశారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో అర్హులైన లబ్ధిదారులను గుర్తించి అధికార యంత్రాంగమే నేరుగా వారి ఇళ్లకు వెళ్లి పెన్షన్లు మంజూరు చేసే విధానానికి శ్రీకారం చుట్టారని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరినీ గుర్తించి ఒకే రోజు 2,698 మందికి పెన్షన్ల మంజూరు పత్రాలు అందించడం ప్రజాపాలనకు నిదర్శనమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ శాఖల అధికారులు, పెన్షన్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

చింతల భూపాల్ రెడ్డి జీవితం
పేద ప్రజలకు అంకితం

అమరజీవి చింతల భూపాల్ రెడ్డి స్తూపావిష్కరణ...

చింతల భూపాల్ రెడ్డి నిస్వార్థమైన,నికాసైన కమ్యూనిస్టు నాయకుడు...

సిపిఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ

మాజీ ఎమ్మెల్సీ చేరుపల్లి సీతారాములు



చౌటుప్పల్ /అక్షిత న్యూస్ స్వర్గీయ చింతల భూపాల్ రెడ్డి జీవితం పేద ప్రజలకు అంకితం అని సిపిఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, మాజీ ఎమ్మెల్సీ చేరుపల్లి సీతారాములు పేర్కొన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా మాజీ కార్యదర్శి వర్గ సభ్యులు, అమరజీవి కామ్రేడ్ చింతల భూపాల్ రెడ్డి స్తూపావిష్కరణ, ప్రధమ వర్ధంతి సభ, స్థూపావిష్కరణను బుధవారం చౌటుప్పల్ మున్సిపాలిటీలోని తంగడి పెళ్లి రోడ్డులోని నాగులకుంట వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ సీతారాములు, సిపిఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ పాల్గొని స్థానిక నాయకులతో కలిసి జెండా ఆవిష్కరణ , స్తూపావిష్కరణ చేశారు. సిపిఎం పార్టీ చౌటుప్పల మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్ అధ్యక్షతన నిర్వహించిన వర్ధంతి సభలో జాన్ వెస్లీ మాట్లాడుతూ... కందాల రంగారెడ్డి నాయకత్వంలో పని చేసి, కమ్యూనిస్టు ఉద్యమాన్ని నిర్మాణానికి అహర్నిశలు కృషి చేసి, ఎంతోమందిని ఉద్యమ నిర్మాణానికి తయారుచేసిన ఘనత చింతల భూపాల్ రెడ్డిదే అని తెలిపారు.చౌటుప్పల్ లో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటుకై, 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికై, అదే సందర్భంలో చౌటుప్పల ప్రాంతంలోని ఫ్లోరైడ్ పీడిత సమస్యపై త్రాగునీటికై కృష్ణా జలాలు, సాగునీరు లేక ఈ ప్రాంత రైతులు అవస్థలు పడుతుంటే తెప్పలచెరువు నుండి మల్కాపురం, కైతాపురం, ధర్మోజి గూడెం, లక్కారం, చెరువులోకి నీళ్లను కాలువ ద్వారా నింపడం జరిగిందని గుర్తు చేశారు.మూసి పిలాయి పెళ్లి కాలువ సాధనకై ప్రజలను పెద్ద ఎత్తున రైతులను సమీకరించి సాధించిన ఘనత అమరజీవి కామ్రేడ్ చింతల భూపాల్ రెడ్డి కే దక్కుతుందని అన్నారు.

పార్టీ నిర్మాణం కోసం అహర్నిశలు కృషి చేశారు...

మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు మాట్లాడుతూ.. మునుగోడు డివిజన్ పార్టీ కార్యదర్శిగా, యాదాద్రి భువనగిరి జిల్లా పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యునిగా, పార్టీకి, ప్రజలకు, అనేక ప్రజా పోరాటాలు నిర్వహించి సాధించిన వ్యక్తి కామ్రేడ్ చింతల భూపాల్ రెడ్డి అని కొనియాడారు.పార్టీ నిర్మాణ విస్తరణ కోసం విద్యార్థి, యువజన, మహిళా, కార్మిక, రైతు, రంగాలను బలోపేతం చేసి ఆర్టీసీ డ్రైవర్గా జీవితాన్ని ప్రారంభించి ఒకపక్క ఉద్యోగం చేసుకుంటూనే మరో పక్క ఉద్యమాలు చేస్తూ పార్టీ విస్తరణ కోసం పూర్తి కాలం కార్యకర్తలారా నిస్వార్థం మైన, నికాసైన కమ్యూనిస్టు చింతల భూపాల్ రెడ్డి అని అన్నారు. ఈ సభలో సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్, కొండమడుగు నరసింహ, కల్లూరి మల్లేశం, బూరుగు కృష్ణారెడ్డి, ఎండి పాషా, శ్రీనివాస చారి, గంగాదేవి సైదులు, అవ్వరు రామేశ్వరి, రాగిరి కిష్టయ్య, సిర్పంగి స్వామి, బండారు నరసింహ, దండా అరుణ్ కుమార్ , గడ్డం వెంకటేష్, గోపగోని లక్ష్మణ్, బత్తుల జయమ్మ దాసు, ఆకుల ధర్మయ్య, ఉస్కాబుల శ్రీనివాస్, ముత్యాలు, ఉష్కావుల రమేష్, బత్తుల శ్రీశైలం, అవ్వారి గోవర్ధన్, చింతల విప్లవ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక క్షేత్రం కైలాసం గుట్టపై నూతన వెలుగులు నింపిన సుంకిరెడ్డి..

భక్తుల సౌకర్యార్థం సొంత నిధులతో రెండు హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేసిన ప్రజాసేవకుడు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి





కల్వకుర్తి అక్షిత ప్రతినిధి ఆధ్యాత్మిక ప్రదేశాల అభివృద్ధితో పాటు భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలనే సంకల్పంతో కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని కైలాసగుట్టపై రెండు హైమాస్ట్ లైట్లను ఐక్యత ఫౌండేషన్ వైర్మన్,టాస్క్ సీ.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి తన సొంత నిధులతో ఏర్పాటు చేశారు.కైలాసం గుట్టను దర్శించుకునేందుకు వచ్చే భక్తులకు రాత్రి వేళల్లో సైతం తగినంత వెలుతురు అందించడంతో పాటు, గుట్ట పరిసర ప్రాంతాల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు..

ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ.ప్రజలకు ఉపయోగపడే పనులు చేయడం నా బాధ్యతగా భావిస్తాను..ముఖ్యంగా ఆధ్యాత్మిక ప్రదేశాలను సందర్శించే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు నా వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుంది.. కైలాసగుట్ట అభివృద్ధికి భవిష్యత్తులో కూడా అవసరమైన సహకారం అందిస్తాను" అని తెలిపారు.కైలాసం గుట్టపై హైమాస్ట్ లైట్ల ఏర్పాటు పట్ల కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ.. సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు..లిఆధ్యాత్మిక క్షేత్రాల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ, భక్తుల అవసరాలను గుర్తించి సొంత నిధులతో లైట్లు ఏర్పాటు చేయించడం అభినందనీయమని పేర్కొన్నారు.. ప్రజా సేవలో భాగంగా ఆధ్యాత్మిక ప్రదేశాలకు అందిస్తున్న ఈ సహకారం మరింత మందికి స్ఫూర్తిదాయకమని తెలుపుతూ,

భగవంతుని ఆశీసులతో గొప్ప స్థానాలకు చేరుకోవాలని కోరుకుంటున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో.పురం శేఖర్ రెడ్డి,బావాండ్ల మధు,సూరం తిరుపతి రెడ్డి,రఘు యాదవ్ స్వామి,కుడుముల శేఖర్ రెడ్డి,సాదు మురళీధర్ రెడ్డి,సురేష్ గౌడ్,వేణుగోపాల్ అయ్య,దామర్ల శేఖర్,పురం మహేశ్వర్ రెడ్డి,బాలరాజు యాదవ్ బాలయ్య,దేశం శ్రీనివాసులు,రవి,పుమాల్ సాయి, సందీప్,ఉపేందర్ రెడ్డి,శివ లతో పాటు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తో నే సాధ్యం సంక్షేమం

సర్పంచ్ కొయ్యడ వెంకటేశం గౌడ్

చేయూత పెన్షన్ ప్రొసీడింగ్ పత్రాల పంపిణి



కొండపాక అక్షిత ప్రతినిధి:కొండపాక మండల పరిధిలోని తిమ్మారెడ్డిపల్లిలో గ్రామంలోని కొంత మంది చేయూత పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకోగ.. వారికీ గ్రామ సర్పంచ్, పాలకవర్గం చోరువతో 17 మందికి మంజూరైనా చేయూత పెన్షన్ ప్రొసీడింగ్ పత్రాలను పంపిణి చేయడం జరిగింది.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ...మంజూరైనా పెన్షన్ లలో వితంతు, గీత కార్మికుల, వికలాంగుల, వారీగా ఉన్నాయి.త్వరలో వృద్ధాప్య, ఇతర పెన్షన్ లు కూడా వస్తాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాలు ప్రతి పేదవాడికి చేరేలా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నందుకు వారికీ,గ్రామం తరుపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ప్రేమలత మహేందర్,పంచాయతీ కార్యదర్శి నర్సిములు,తెలంగాణ రాష్ట్ర వార్డ్ మెంబెర్స్ ఫోరమ్ సిద్దిపేట జిల్లాప్రధాన కార్యదర్శి గద్దె రాజు, వార్డ్ సభ్యులు తుమ్మ నాగయ్య,ఆలేటి సుజాత, ఎండీ నహీం, సార్ల కనకయ్య, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు కాసుల చంద్రరెడ్డి,ఉపాధ్యక్షులు కోలా స్వామి,లబ్ధిదారులు పాల్గొన్నారు.

లక్ష్మాపురం - మునిపంపుల ప్రధాన రహదారి పనులు వెంటనే పూర్తి చేయాలి

ఎమ్మెల్యే వీరేశం స్పందించి ప్రజల ఇబ్బందులు తొలగించాలి

బీఎస్పీ మండల అధ్యక్షుడు నకిరేకంటి నరేష్



రామన్నపేట అక్షిత ప్రతినిధి ముని‌పంపుల నుండి లక్ష్మాపురం గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి పనులను ప్రారంభించి మధ్యలోనే నిలిపివేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీఎస్పీ మండల అధ్యక్షుడు నకిరేకంటి నరేష్ ఆవేదన వ్యక్తం చేశారు. రహదారి నిర్మాణ పనులను వెంటనే తిరిగి ప్రారంభించి త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే వీరేశం, సంబంధిత అధికారులను ఆయన డిమాండ్ చేశారు.ముఖ్యంగా వర్షాకాలంలో రహదారి అధ్వానంగా మారడంతో తాటి చెట్లపై కల్లు గీయడానికి వెళ్లే గీత కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రైతులు, వ్యవసాయ కూలీలు తమ పొలాలకు వెళ్లేందుకు రాకపోకలు సాగించలేని పరిస్థితి నెలకొందన్నారు. ఈ రహదారి మీదుగానే వేములకొండ గ్రామ ప్రజలు కూడా ప్రయాణిస్తుండటంతో ఇరువర్గాల ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదని పేర్కొన్నారు. రహదారి సమస్యపై ఇప్పటికే పలుమార్లు వినతిపత్రాలు అందించినప్పటికీ సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదని విమర్శించారు. ఎమ్మెల్యే వీరేశం వెంటనే స్పందించి లక్ష్మాపురం ప్రధాన రహదారి నిర్మాణ పనులను తిరిగి ప్రారంభించి పూర్తి చేయించాలని బీఎస్పీ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామని నకిరేకంటి నరేష్ తెలిపారు. ప్రజలు, రైతులు, గీత కార్మికుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఘనంగా అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమం



చిలుకూరు, నవంబర్ 18 (అక్షిత న్యూస్) నారాయణపురం పాలే అన్నవరం గ్రామంలోని కంఠమహేశ్వర స్వామి ఆలయం వద్ద అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమం మహా లక్ష్మయ్య గురూజీ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం అయ్యప్ప స్వాముల శరణుఘోషతో మార్మోగింది.ఇరుముడి కార్యక్రమాన్ని తిలకించేందుకు గ్రామ ప్రజలు, అయ్యప్ప స్వాముల కుటుంబ సభ్యులు, బంధువులు, భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. భక్తజన సందోహంతో ఆలయ పరిసరాలు సందడిగా మారాయి. గురూజీ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు సంప్రదాయబద్ధంగా నిర్వహించడంతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. భక్తులు అయ్యప్ప స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. గ్రామంలో పండుగ వాతావరణం నెలకొన

సీఎం సభకు ప్రజలు భారీగా తరలిరావాలి...

సభా స్థలాన్ని పరిశీలించిననీలం మధు ముదిరాజ్



పటాన్‌చెరు అక్షిత ప్రతినిధి. సిద్దిపేటలో నేడు నిర్వహించనున్న ముఖ్యమంత్రి సభకు ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి నీలం మధు ముదిరాజ్ పిలుపునిచ్చారు. బుధవారం ఆయన సిద్దిపేటలోని సీఎం సభా స్థలాన్ని అక్కడే ఉన్న మంత్రివర్యులు దామోదర రాజా నరసింహ, స్థానిక ఇంచార్జ్ పూజల హరికృష్ణ గార్లతో కలిసి పరిశీలించారు. భారీ సంఖ్యలో ప్రజలు సభకు హాజరయ్యే అవకాశం ఉన్నందున ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు అధికారులు చేపడుతున్న సరే కాంగ్రెస్ శ్రేణులు కూడా తమ వంతు సహాయ సహకారాలు అందించాలని నాయకులకు సూచించారు. తాగునీరు, పారిశుద్ధ్యం, పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని శ్రేణులకు తెలిపారు.ఈ సందర్భంగా నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సభను విజయవంతం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. సీఎం ప్రసంగాన్ని వినేందుకు ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. సభకు వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా ఉండేలా చూడాలని అధికారులను, పార్టీ నాయకులను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సభ నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

సత్తుపల్లిలో జి.ఓ 59 దరఖాస్తుదారుల క్రమబద్ధీకరణ సర్వే



సత్తుపల్లి, అక్షిత న్యూస్: సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలో 59 జీవో దరఖాస్తుదారుల క్రమబద్ధీకరణ సర్వే కొనసాగుతుంది. బుధవారం నాడు 59 జీవో క్రమబద్ధీకరణ దరఖాస్తుదారుల ఇళ్ల వద్దకు వెళ్లి ప్రభుత్వ అధికారులు మరియు సిబ్బంది సర్వే నిర్వహించారు.గతంలో 59 జీవో ప్రకారం అర్హులైన వారు సంబంధిత పత్రాలను సమర్పించి క్రమబద్ధీకరణ కోసం దరఖాస్తు చేసుకోవచ్చని, దరఖాస్తుతో పాటు సమర్పించిన సంబంధిత పత్రాలను పరిశీలించి అర్హులైన వారిని సర్వే నిర్వహించి క్రమబద్ధీకరణ చేస్తామని ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ఇళ్లకు స్వయంగా అధికారులు వెళ్లి సర్వే నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డి ఈ మరియన్న, జిపిఓ వెంగళరావు సిబ్బంది ఇమ్మానుయేల్ రవి తదితరులు పాల్గొన్నారు.

వైద్య కళాశాల నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

విద్యార్థులకు అన్ని వసతులతో నాణ్యమైన భవనాలు నిర్మించాలి

నిర్మాణ పనులపై ప్రతి వారం సమీక్షిస్తా..కలెక్టర్ భవేశ్ మిశ్రా స్పష్టం...



నిర్మల్, నవంబర్ 18, అక్షిత ప్రతినిధి :నిర్మల్ ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణ పనులను వేగవంతం చేసి, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. వైద్య విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు, ఆధునిక వసతులతో కూడిన కళాశాల భవనాలను నిర్మించాలని స్పష్టం చేశారు.బుధవారం నిర్మల్ పట్టణంలోని ప్రస్తుతం నిర్వహిస్తున్న ప్రభుత్వ వైద్య కళాశాలలో సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. నూతన వైద్య కళాశాల నిర్మాణ పనుల పురోగతిని శాఖల వారీగా అడిగి తెలుసుకున్నారు. చేపట్టిన పనుల స్థితిగతులను సమీక్షిస్తూ పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. వైద్య విద్యను అభ్యసించే విద్యార్థులకు అన్ని విభాగాలు అందుబాటులో ఉండేలా కళాశాల నిర్మాణాన్ని చేపట్టాలని సూచించారు. ప్రతి నిర్మాణ పనిలో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, ఎలాంటి జాప్యం లేకుండా పనులను గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు.

విద్యార్థులకు మెరుగైన వసతి సౌకర్యాలు

విద్యార్థుల వసతి గృహాల నిర్మాణంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థులు సౌకర్యవంతమైన వాతావరణంలో నివసిస్తూ వైద్య విద్యను అభ్యసించేందుకు అనువైన వసతులు కల్పించాలని తెలిపారు. కళాశాలలో అవసరమైన అన్ని విభాగాలు, మౌలిక సదుపాయాలను సమకూర్చి పూర్తిస్థాయి వైద్య విద్యా కేంద్రంగా తీర్చిదిద్దాలని పేర్కొన్నారు.

ప్రతి వారం నిర్మాణ పనులపై సమీక్ష

వైద్య కళాశాల నిర్మాణ పనుల పురోగతిని తానే స్వయంగా ప్రతి వారం సమీక్షిస్తానని కలెక్టర్ భవేశ్ మిశ్రా స్పష్టం చేశారు. అధికారులు సమన్వయంతో పనిచేస్తూ పనులను వేగవంతం చేయాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి రాజేందర్, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి పర్యవేక్షకులు గోపాల్ సింగ్, వైద్య కళాశాల ప్రిన్సిపల్ శారద, ఆర్ అండ్ బి ఏఈ అంజనేశ్వర్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు...

భూగర్భ జలాలను పొదుపుగా వాడుకోవాలి

వరి సాగుకు బదులుగా ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలి

వ్యవసాయ అధికారి వీరభద్రం



రాయపర్తి అక్షిత ప్రతినిధి మండలంలోని పెరికేడు గ్రామంలో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 'ఖేత్ బచావో అభియాన్' కార్యక్రమంలో భాగంగా రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. గ్రామ సర్పంచ్ తీగల సాయిలు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వీరభద్రం మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు సక్రమంగా కురవక భూగర్భ జలమట్టాలు పడిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. యాసంగిలో వరి సాగు చేయడం వల్ల అధికంగా భూగర్భ జలాలను వినియోగించాల్సి వస్తుందని, దీంతో భవిష్యత్తులో తాగునీటి ఎద్దడి ఏర్పడే ప్రమాదం ఉందని తెలిపారు. వరి పంటకు బదులుగా తక్కువ నీరు అవసరమయ్యే పప్పుధాన్యాలు, నూనెగింజలు, చిరుధాన్యాలు, కూరగాయల పంటలను సాగు చేసి అధిక లాభాలు పొందాలని రైతులకు సూచించారు. వ్యవసాయ శాఖ సూచనలు పాటించి నష్టాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. వెటర్నరీ డాక్టర్ సుధారాణి మాట్లాడుతూ పశువులకు అవసరమైన పశుగ్రాసం అందుబాటుపై రైతులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. పశుగ్రాసం సాగుకు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, వివరాల కోసం పశు సంవర్ధక శాఖ అధికారులను సంప్రదించాలని తెలిపారు. ఏఈఓ దీపిక మాట్లాడుతూ ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించేందుకు రైతుల వారీగా విత్తనాలు, డ్రిప్, స్ప్రింక్లర్లు, మల్చింగ్, సోలార్ ఫెన్సింగ్ అవసరాల వివరాలను సేకరిస్తున్నట్లు తెలిపారు. ఇంకా వివరాలు అందించని రైతులు పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ కార్డుతో పాటు అవసరమైన పరికరాల వివరాలను సంబంధిత ఏఈఓలకు అందించాలని, నవంబర్ 19 చివరి తేదీ అని పేర్కొన్నారు. సర్పంచ్ తీగల సాయిలు మాట్లాడుతూ అధికారులు సూచించిన విధంగా రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుకు ముందుకు రావాలని, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని భూగర్భ జలాలను పొదుపుగా వినియోగించాలని కోరారు. గృహ అవసరాలకు వినియోగించే విద్యుత్‌ను కూడా పొదుపు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి వెంకటేష్, ఉపసర్పంచ్ దురిశెట్టి రమేష్, వార్డు సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రత నిబంధనలను తప్పనిసరి పాటించాలి

విద్యార్థులు రోడ్డు భద్రత పై అవగాహన కలిగి ఉండాలి

విశాల భారతిలో రోడ్డు భద్రత నియమాలపై అవగాహన..

ట్రాఫిక్ సిఐ నందగిరి వెంకటేష్



చౌటుప్పల్ /అక్షిత న్యూస్ విద్యార్థులు రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలని చౌటుప్పల్ ట్రాఫిక్ సిఐ నందగిరి వెంకటేష్ తెలిపారు. బుధవారం స్థానిక పట్టణ కేంద్రంలోని విశాల భారతి పాఠశాలలో రోడ్డు భద్రతపై ఆయన విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా చౌటుప్పల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నందగిరి వెంకటేష్ మాట్లాడుతూ... రోడ్డుకు ఎడమవైపు మాత్రమే నడవాలని, జీబ్రా క్రాసింగ్ వద్ద మాత్రమే రోడ్డు దాటాలని, బైక్ మీద ప్రయాణం చేస్తున్నప్పుడు హెల్మెట్ ధరించాలని, ఫోర్ వీలర్స్ లో సీట్ బెల్ట్ ధరించాలని విద్యార్థులకు తెలిపారు. ప్రాథమిక రహదారి రోడ్డు భద్రత నియమాలపై తల్లిదండ్రులకు కూడా అవగాహన కల్పించాలని తెలపారు. ప్రతి విద్యార్థి రహదారి భద్రతకు ప్రచారకర్తగా మారాలని సూచించారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారి ప్రాణాలను కాపాడటంలో "గోల్డెన్ అవర్" అత్యంత కీలకమని వివరించారు. అలాగే రోడ్డు ప్రమాదంలో గాయపడిన ప్రమాద బాధితులకు సహాయం చేసే గుడ్ సమారిటన్లకు ప్రభుత్వాన్ని ఇస్తున్న చట్టపరమైన రక్షణలు,ప్రోత్సాహాలను విద్యార్థులకు వివరించారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నిబంధనలను పాటిస్తే రోడ్డు ప్రమాదాలను తగ్గించవచ్చునని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏఎస్ఐ, ఎస్సై, పోలీస్ సిబ్బంది, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం శ్రీనివాస ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.